VCAT
Vyoma Current Affairs Today
e-magazine

Vyoma Current Affairs
www.vyoma.net

# కేంద్ర ఆర్థిక సర్వే 2017-18

పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ తాలూకు ప్రభావాల నుంచి బయటపడి దేశ ఆర్థిక వ్యవస్థ చక్కగా పుంజుకుంటోందని 2018-19 ఆర్థిక సంవత్సరంలో 7-7.5 శాతం స్థాయిలో వృద్ధి రేటు నమోదవుతుందని 2017-18 సంవత్సర ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. 2018 జనవరి 29న ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ పార్లమెంటు ముందుంచిన ఈ సర్వే.. ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా మళ్లీ గత స్థానానికి చేరుకుంటామని ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.

**ఆర్థికసర్వే ముఖ్యాంశాలు**

- 2017-18లో జీడీపీ వృద్ధి రేటు 6.75 శాతంగా ఉండొచ్చు.
- 2018-19లో ఇది 7-7.5%కి చేరుతుంది
- చమురు ధరలు పెరిగినా లేక షేర్ల ధరలు పడినా విధానపరమైన చర్యలు అవసరం.
- వ్యవసాయానికి సహకారం పెంచడం, ఎయిర్ ఇండియా ప్రైవేటీకరణ, బ్యాంకుల రీక్యాపిటలైజేషన్ వచ్చే ఏడాదిలో పూర్తి చేయాలి.
- పరోక్ష పన్నులు 50 శాతం పెరిగినట్టు జీఎస్‌టీ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.
- రాష్ట్రాలు, స్థానిక ప్రభుత్వాలు వసూలు చేసే పన్నులు ఇతర సమాఖ్య దేశాలతో పోల్చి చూస్తే చాలా తక్కువగా ఉన్నాయి.
- పెద్ద నోట్ల రద్దు కారణంగా ఆర్థిక పొదుపునకు ప్రోత్సాహం లభించింది.
- 2017-18లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.3 శాతం. గత 6 ఆర్థిక సంవత్సరాల్లో ఇదే కనిష్ట స్థాయి.
- 2017-18లో సంస్కరణల కారణంగా సేవల రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 15 శాతం పెరిగాయి.
- కార్మిక చట్టాలు మెరుగ్గా అమలు చేసేందుకు టెక్నాలజీని వినియోగించాలి.
- స్వచ్ఛభారత్ వల్ల గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్ల వసతులు పెరిగాయి. 2014లో 39 శాతమే ఉంటే, 2018 నాటికి 76%కి చేరాయి.
- సమ్మిళిత వృద్ధికి గాను విద్య, ఆరోగ్యం వంటి సామాజిక రంగాలకు ప్రాధాన్యమివ్వాలి.
- వస్తు, సేవల ఎగుమతుల్లో తెలంగాణ 5వ స్థానం దక్కించుకుంది.
- దాదాపు 70 శాతం విదేశీ ఎగుమతులు మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచే జరిగాయి.
- వస్తు, సేవల విదేశీ ఎగుమతుల్లో రాష్ట్రాల వాటా గురించి దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆర్థిక సర్వేలో పొందుపరిచారు. జీఎస్టీ గణాంకాల ద్వారా ఇది సాధ్యమైంది. అయితే ఈ గణాంకాల్లో జీఎస్టీయేతర (పెట్రోలియం తదితర) వస్తు, సేవల వివరాలు లేవు.
- విదేశీ ఎగుమతుల్లో మహారాష్ట్ర వాటా 22.3 శాతం, గుజరాత్ వాటా 17.2 శాతం, కర్ణాటక వాటా 12.7 శాతం, తమిళనాడు వాటా 11.5 శాతం, తెలంగాణ వాటా 6.4 శాతంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ 9వ స్థానంలో 2.8 శాతం వాటా కలిగి ఉంది.
- అంతర్రాష్ట్ర ఎగుమతుల్లో తొలి 5 స్థానాల్లో మహారాష్ట్ర, గుజరాత్, హర్యానా, తమిళనాడు, కర్ణాటకలు నిలిచాయి.
- 10వ స్థానంలో ఆంధ్రప్రదేశ్, 12వ స్థానంలో తెలంగాణ నిలిచాయి.
- అంతర్రాష్ట్ర దిగుమతుల్లో మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లు తొలి 5 స్థానాల్లో నిలవగా, 10వ స్థానంలో తెలంగాణ, 11వ స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది.

**గణాంకాలు..**

| | |
|---|---|
| జీడీపీ | 6.5 (2017-18 ముందస్తు అంచనా) |
| టోకు ద్రవ్యోల్బణం | 2.9 (2017-18 ఏప్రిల్-డిసెంబర్) |
| స్థూల ద్రవ్యోల్బణం | 3.2 (2017-18 బడ్జెట్ అంచనా) |
| విదేశీ వాణిజ్యం | విదేశీ ఎగుమతులు 12.1 శాతం(2017-18 ఏప్రిల్-డిసెంబర్) |
| | విదేశీ దిగుమతులు 21.8 శాతం(2017-18 ఏప్రిల్-డిసెంబర్) |
| విదేశీ మారకపు నిల్వలు | 409.4 బిలియన్ డాలర్లు(2017-18 ఏప్రిల్ - డిసెంబర్) |
| ఆహార ధాన్యాల ఉత్పత్తి | 134.7 మిలియన్ టన్నులు(2017-18 తొలి ముందస్తు అంచనా) |

vyoma